# ఆదిలాబాద్ - మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



శుక్రవారం 07 జూన్, 2024, పేజీలు 08

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్


# గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**మంచిర్యాల ప్రతినిధి, 06జూన్, సూర్య మేజర్ న్యూస్**

జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి టి.జి.పి.ఎస్.సి. చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి, టి.జి.పి.ఎ. రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు, కమీషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ, విద్య,పంచాయతీ శాఖల అధికారులతో గ్రూప్-1 పరీక్ష నిర్వహణ, ఖరీఫ్ సంబంధిత విత్తనాలు, ఎరువులు, మిషన్ భగీరథ, ఏకరూప దుస్తుల తయారీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 9న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు జరుగనున్న గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ, పరీక్ష నిర్వహణ కొరకు 20 పరీక్షా




కేంద్రాలకు ప్రాంతీయ సమన్వయకర్తను నియమించడం జరిగిందని, సమన్వయకర్త ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడంపై శిక్షణ ఇవ్వడంతో పాటు పోలీస్ బయోమెట్రిక్ అధికారుల ద్వారా బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తరువాయి...2లో

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ జూన్ 6, సూర్య మేజర్ న్యూస్**



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం అక్కాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తరువాయి..2లో

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాదు, 06జూన్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు , బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే దృఢ సంకల్పంతో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. గురువారం తాంసి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంను జిల్లా పాలనాధికారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంను జిల్లా యంత్రాగం సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ,ఇంటింటి ప్రచారం చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ప్రగతిని వివరించాలన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నాణ్య మైన మధ్యాహ్నం భోజనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని , బడి బయట పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తరువాయి..2లో

# గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జూన్ 9న జిల్లాలో జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పి. టి. జి. బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, అదనపు ఎస్. పి. ప్రభాకర్, సి. ఐ. సతీష్, ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీనరసింహ, పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు హాల్‌టిక్కెట్లను టి.జి.పి.ఎస్.సి. వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఉదయం 9 గం.ల నుండి 10 గం.ల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గం?ల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగా నిర్ధారించుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు అందించే వ్యక్తిగత ఓ.ఎం. ఆర్. షీట్లపై సంబంధిత అభ్యర్థుల వివరాలు ముద్రించి వస్తాయని, అట్టి వివరాలతో పాటు, పరీక్ష నియమ, నిబంధనలను సరి చూసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు



పాటించవలసిన నియమాలను హాల్‌టిక్కెట్లపై ముద్రించడం జరిగిందని, అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. ప్రతి అరగంటకు ఒకసారి సమయాన్ని తెలియజేసేలా గంట మోగించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే ముందుగానే పరీక్ష సంబంధించిన నియమ, నిబంధనలను చదువుకొని పూర్తిగా తెలుసుకొని ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట బ్లూ / బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతో పాటు ప్రభుత్వంచే జారీ చేయబడిన ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డు (పాస్‌పోర్ట్, పాన్‌కార్డు, ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతరత్రా) తీసుకురావాలని, క్రొత్తగా దిగిన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో హాల్‌టిక్కెట్‌పై అతికించాలని తెలిపారు. హాల్‌టిక్కెట్‌పై ఫోటో సరిగా లేనట్లయితే టి.జి.పి.ఎస్.సి. వెబ్‌సైట్‌లో ఉంచిన అండర్ టేకింగ్ నమూనా తీసుకొని 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలపై గెజిటెడ్ అధికారుల సంతకం / ఆఖరుగా చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకం తీసుకొని రావాలని తెలిపారు. పరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

శుక్రవారం 07 జూన్ 2024

# గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**మొదటి పేజీ తరువాయి...**

అభ్యర్థులకు అందించే ప్రత్యేక ఓ.ఎం.ఆర్. షీట్లు, పరీక్ష వ్రాసే విధానంపై తెలియజేయాలని, శుక్రవారం రోజున పరీక్ష సంబంధిత పత్రాలు, సామాగ్రి స్ట్రాంగ్ రూమ్లకు చేర్చడం జరుగుతుందని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, స్ట్రాంగ్రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు తరలించడంతో పాటు పరీక్ష ముగిసిన తరువాత తిరిగి హైదరాబాద్ పంపించే సమయంలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఫ్లయింగ్ స్వార్డ్తో అవసరమైన సిబ్బందిని నియమించాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు ఇతర అంశాలను నిబంధనల ప్రకారం అనుమతించడం జరుగదని తెలిపారు. బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల వేలిముద్రలు,ఫొటోలు స్వీకరించడంలో పరికరం పని చేయని పక్షంలో నిబంధనల ప్రకారం వెంటనే మరొక పరికరాన్ని అమర్చాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో 3 సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని, ఇన్విజిలేటర్లకు సైతం మొబైల్ ఫోన్లు,డిజిటల్ వాచ్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో అవసరమైన త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతరత్రా సౌకర్యాలను సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాలు, ఎరువులు జిల్లాల వారిగా సమకూర్చడం జరిగిందని, జిల్లా స్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సామరస్యంగా రైతులందరికీ అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు,ఎరువుల విక్రయం, వినియోగం జరుగకుండా వ్యవసాయ, పోలీసు శాఖ సమ్వయంతో టాస్క్ఫోర్ కమిటీ ఏర్పాటు చేసి కట్టుదిట్టమై చర్యలు చేపట్టాలని, ఫర్టిలైజర్ షాపుల యజమానులు తమ షాపులలో లభించే విత్తనాలు, ఎరువుల పూర్తి వివరాలు ప్రదర్శించాలని,రైతులు కొనుగోలు చేసిన వాటికి ఖచ్చితంగా రశీదు జారీ చేయాలని, తప్పనిసరిగా రిజిస్టర్లు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వంచే గుర్తించబడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిగ దిగుబడి సాధించి లబ్ది పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో విత్తనాలు, ఎరువులు షాపులలో జరుగుతున్న విక్రయాలకు సంబంధించి ఆన్లైన్లో, భౌతికంగా నిల్వలు పరిశీలించాలని, మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో వివరాలు పరిశీలించి ప్రతి రోజు నిర్దేశిత నమూనాలో నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో లభ్యత ఉన్న విత్తనాలు, ఎరువుల వివరాలు రైతులందరికీ తెలిసేలా ప్రతి రోజు ప్రకటించాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో 52 లక్షల ఆవాసాలకు



నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటి అందించడం జరుగుతుందని, ఇంకా అవసరమైన ఉన్న ఆవాసాలను గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థినీ, విద్యార్థులకు ఒక జత ఏకరూప దుస్తులు అందించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, ఈ నెల 11వ తేదీన అవసరమైన మేర ఏకరూప దుస్తులను సిద్ధం చేసి సమకూర్చుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి, సహాయం కొరకు జిల్లాలో ప్రత్యేక హెల్ప్ లైన్ నం.08736-250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలను నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు పంట సాగు చేసి రైతులు లబ్ది పొందే అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,దుస్తుల కుట్టు కేంద్రాలను అధికారులు ప్రతి రోజు సందర్శిస్తూ పనుల పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మిషన్ భగీరథ ఈ, ఈ, జి.వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ప్రాంతీయ సమన్వయకర్త డా.చక్రపాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి..



ఈ కార్యక్రమంను విజయవంతం చేస్తూ రోజు వారి కార్యక్రమాలలో భాగంగా 7వ తేదీన -బడి ఈడు పిల్లల ఇళ్లను సందర్శించాలి.8 నుండి 10వ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్ ఔట్స్ పిల్లలను గుర్తించి,బడిలో చేర్పించుట (సిడబ్ల్యూఎస్ఎన్) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీప భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 11వ తేదీన సమీక్ష నిర్వహించి 6నుండి10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలపై గ్రామసభ, నమోదు కానీ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం 12వ తేదీన పాఠశాల పునః ప్రారంభం కాబట్టి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఏఏపీసి కమిటీలచే చేపట్టిన పనులను ప్రారంభిస్తూ పాఠ్య , నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తుల



పంపిణీ చేయాలన్నారు. తదుపరి కార్యక్రమాలపై ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని అన్నారు.13వ తేదీన ఎఫ్ఎల్ఎన్/ఎల్ఐపి నిర్వహించాలి.14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం,బాల సభ,15 వ తేదీన విలీన విద్యా దినోత్సవం,బాలిక విద్యా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 18 వ తేదీన తరగతి గదుల డిజిటలీకరణపై అవగాహన,మొక్కల పెంపకంప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు.19వ తేదీన అన్ని తరగతుల విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహిస్తూ క్రీడా దినోత్సవం జరపాలని ఆయన తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించబడ్డాయని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారిని ప్రయోజకులు చేయగలరని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించి పాఠశాలలో చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పన (రినోవేషన్ ఆఫ్ టాయిలేట్స్) విద్యుదీకరణ,నీటిసరాఫరా)కి సంబంధించిన పనులు పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే పూర్తి చేయుటకై ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనుల తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అదికారి ప్రణిత, డివైఈఈ. శివరాం, డిపిఎం (డిఆర్డిఏ) గంగన్న తహసిల్దార్ లక్ష్మి ఎంపిడిఓ. మోహన్ రెడ్డి మండల నోడల్ అధికారి రాజశంకర్,స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్,అంగన్వాడి సిబ్బంది, అమ్మ ఆదర్శ కమిటి అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.



### అప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగిజావ, ఇతర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతాయని తల్లిదండ్రులకు వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన ప్రతీ విద్యార్థిని పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతకముందు పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందజేయు ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యయులకు అందజేశారు. అనంతరం చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ప్రవేశానికి కలెక్టర్ ప్రవేశపత్రం అందజేశారు. పిల్లల్ని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించడం వల్ల పోషకాలతో కూడిన ఆహారం, వారి మేధస్సు పెరిగేందుకు రకరకాల ఆటపాటలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం బడిబాట ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు.నిర్మల్ గ్రామీణ మండలంలోని కొండాపూర్ మండల సమైక్య వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ ఈజీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేపల చెరువును ఆయన పరిశీలించారు. రైతులు చేపల చెరువు ఏర్పాటు చేసుకోవడం వలన లాభాలను పొందవచ్చని తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసిన విధంగానే ప్రతి మండలానికి 30 మంది రైతులను గుర్తించి చేపల చెరువు ఏర్పాటు దిశగా వారిని ప్రోత్సహించాలని అధికారులనకు సూచించారు. ఈ కార్యక్రమాలలో డీఈవో రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టే పనులు

# నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలి

**- పనులన్నీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాదు టౌన్,06జూన్,సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలని,పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నీటిని





ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన ఛాంబర్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, స్కూల్ యూనిఫాం తయారీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న త్రాగునీరు,టాయిలెట్స్,మైనర్ రిపేర్ ,మేజర్ రిపేర్, బాలికల కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్స్, విద్యుత్ వంటి పనులను ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని పనులు చేపట్టవలసి ఉన్నని, ప్రుటిలోగా పూర్తి చేస్తారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికలు రూపొందించుకొని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను లక్ష్యంగా నిర్దేశించుకుని స్కూల్ తెరచే లోపు పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో చేయించాల్సిన బాధ్యత ఆయా యజమాన్యాలపై ఉందని అన్నారు. నిధుల అందుబాటు లో ఉన్నాయని, ఎలాంటి నిధుల కొరత లేనందున త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు చేపట్టకముందు,పనులు చేపట్టిన తర్వాత ఫోటోలు పంపాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని,విద్యార్థులకు యూనిఫామ్‌లను పాఠశాల పునః ప్రారంభం కావడానికి ముందే యూనిఫాంలు ఆయా పాఠశాలలకు సకాలంలో అందించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యత స్వయం సహాయ సంఘాలకు అప్పగించడం జరిగిందని ,ఇప్పటివరకు ఎన్ని జతల యూనిఫామ్‌లను సిద్ధం చేశారని,ఇంకా ఎన్ని జతల బట్టలు కుట్టవలసి ఉందని,మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయా అని,ప్రతిరోజు సగటున ఎన్ని యూనిఫామ్ లు తయారు చేస్తున్నారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా యూనిఫాంలో తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫాంల తయారీకి సంబంధించిన నివేదికను రోజువారీగా అందించాలని అధికారులకు కోరారు.కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి ప్రణీత,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులను

# వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జూన్ సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బజారువాడ ప్రాంతంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఏ.పి.ఓ. శ్రీనివాస్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పాఠశాలల పున: ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని సందర్శించి పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో ఐదు మేకలు, గొర్రె మృతి

**కడెం,జూన్ 6, సూర్య మేజర్ న్యూస్ :**

పిడుగుపాటుతో ఐదు మేకలు ఒక గొర్రె మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అంబారిపేట్ చెందిన జింక వెంకటేష్ రోజులాగే తన మేకల మందను మేపడానికి గ్రామ సమీపన వెళ్లగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో పిడుగుపాటుకు గురై ఐదు మేకలు, ఒక గొర్రె చనిపోగా మరో రెండు మేకలు గాయపడినట్టు బాధితుడు వివరించారు. మృతి చెందిన వాటి విలువ దాదాపు 80 వేల పైన ఉంటుందని బాధితుడు తెలిపారు.ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.



## గైర్హాజరు ఉద్యోగులు

# తప్పకుండా విధులకు హాజరవ్వాలి

**శ్రీరాంపూర్, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటివరకు గైర్హాజరైన ఉద్యోగులు ఇప్పటినుంచి తప్పకుండా వీధులకు హాజరు అవ్వాలని గురువారం



జనరల్ మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఏరియా మేనేజర్ జనరల్ బీ సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు హాజరు శాతాన్ని పెంచుకోవాలని, కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో గైర్హాజరైన ఉద్యోగుల కుటుంబాలతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తుందని ఉద్యోగులందరూ ప్రతినెల 20 మస్టర్లు చేయాలని కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు బి.రాధా కుమారి. పర్సనల్ డి జి ఎం అరవిందరావు, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, సీనియర్ పిఓ కాంతారావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎస్. కె. బాజీ సైదా కార్మిక కుటుంబాలు, కార్మికులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల

# జీతాలు వెంటనే చెల్లించాలి



**శ్రీరాంపూర్, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్ ఆర్ పి 1, 3 ఐ కే, 1ఏ గనులలో మేషన్ అండ్ చిప్పింగ్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీతాలను వెంటనే ఇప్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఎస్ ఓ టు జిఎం పురుషోత్తం రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజి సైదా, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల జీవితాలు, మూలుగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని, చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వచ్చే అరకొర జీతాలు కూడా సమయానికి రాక కనీస వసతులు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు,ఆందోళనలకు గురవుతున్నారు. కావున యాజమాన్యం వెంటనే స్పందించి మేషన్ అండ్ చిప్పింగ్ ఇ ఇ ఎంటర్ప్రైజెస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సదరు కాంట్రాక్టర్ గత 3 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని జీతాలు అడిగిన కార్మికులకు డ్యూటీలు చేస్తే చేయండి లేదా వెళ్లిపొమ్మని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని కాబట్టి యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సిన 3 నెలల జీతాలను కాంట్రాక్టర్ వద్ద నుండి ఇప్పించాలని ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టువర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్, నాయకులు సాయి ,శ్రీనివాస్, విజయ్, వెంకటేష్, కృష్ణ ,మల్లేష్, రమేష్, తిరుపతి, మనోజ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలోకి వెళ్లాలంటే మురికి నీళ్లు దాటాల్సిందే



**తలమడుగు, 6 జూన్ ,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండల కేంద్రంలో గురువారం రోజు కురిసిన భారీ వర్షానికి మండలంలోని చాలా చోట్ల వర్షం బీభత్సం సృష్టించింది మండల కేంద్రంలో ప్రైవేట్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు నాయకులు యువకులు ప్రజలు విద్యార్థులు ఎవరైనా సరే మండల పరిషత్ కార్యాలయంలో పని ఉందని వెళితే ముందుగా ఉద్యోగుల దగ్గర పని కోసం వెళితే ముందు మురికి నీళ్ల దర్శనం చేసుకుని ఆ తర్వాత వాళ్ల పనులు చేసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా వికలాంగులకు చాలా ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడో అయితే పర్లేదు మండల ప్రజల పరిశుభ్రం కోరుకునే మండల పరిషత్ కార్యాలయం ఎదుటే వర్షపు మురికినీళ్లు ఆగడం ప్రతి ఒక్కళ్ళకు ఇబ్బందులు కలిగిస్తుంది.ఇది ఇప్పుడే కాదు గతంలో కూడా ఈ కార్యాలయం ఎదుట చాలాసార్లు ఇలా నీళ్లు ఆగి అటు జనాలకు ఇటు అధికారులకు ఇబ్బంది పెట్టిన సంగతి చూసినా కూడా ఇప్పటికి అధికారులు దానిపై శ్రద్ధ చూపకపోవడం ఏంటని మండల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. నీళ్లు అగినప్పుడు ప్రజలు ఎవరైనా ఆ నీళ్లల్లో నుంచి నడిస్తే వెళ్లేటప్పుడు ఆ నీళ్లలో విష సర్పాల వల్ల ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులుండే మండల కార్యాలయంలోనే ఇలా నీళ్లు ఆగుతుంటే ప్రజలకు పరిశుభ్రతపై ఇంకెలా అవగాహన కల్పిస్తారో అని ముందు కార్యాలయం ఎదుట నీళ్లు ఆగకుండా చూసి ఆ తర్వాత ప్రజలకు మంచి సూత్రాలు చెప్తే బాగుంటుందని వాపోతున్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో సూర్యగుడలో వైద్య శిబిరం

**గుడిహత్నూర్ జూన్ 6 మేజర్ స్టూడియో న్యూస్**

గుడిహత్నూర్ మండలంలోని సూర్యగుడ గ్రామంలో గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు వైద్య శిబిరాన్ని అడిషనల్ ఎస్పీ బి సురేందర్ రావ్ ప్రారంభించారు ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు గిరిజనులు అనారోగ్యానికి గురైతే నాటు మందులు వాడి ప్రాణాల మీద తెచ్చుకోవద్దన్నారు జిల్లా లో అనేక గిరిజన గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డా నరేందర్ రాథోడ్, ఉట్నూర్ డిఎస్పీ నాగేందర్, వార్టికల్ డిఎస్పీ పి శ్రీనివాస్,సైబర్ క్రైమ్ డిఎస్పీ హసిబుల్లా, ఇచ్చోడ సిఐ భీమేష్, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, నేరడిగొండ ఎస్సైలు సయ్యద్ ఇమ్రాన్, డి సునీల్, శ్రీకాంత్, డాక్టర్లు శ్యామ్ సుందర్, అబిజిత్, ప్రీతల్, రాజు, రిమ్స్ వైద్యులు గ్రామస్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజా తీర్పును గౌరవిస్తాం

### - కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క - కొమరం భీం ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 6 జూన్ ,సూర్య మేజర్ న్యూస్**

రాజకీయ లబ్ధికోసం భాజపా మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించిందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని డిసిసి అధ్యక్షుడి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో బుదవారం మాట్లాడారు.ఆదిలాబాద్ లోక్సభ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నానని, ప్రాణమున్నంత వరకు ప్రజలకు సేవలందిస్తానన్నారు.ఆసిఫాబాద్ అసెంబ్లీ



నియోజకవర్గంలో బిజెపి మత రాజకీయాలు చేసిన, బారాస సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి 26,940 ఓట్ల ఆధిక్యత లభించిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గెలుపోటములు సహజమని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ డిసిసీ.అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురి చేయకుండా ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 73,991 ఓట్లు సాధించి ముందంజలో ఉన్నామన్నారు.మరిన్ని ఎక్కువ ఓట్లు వస్తే బాగుండేదని, అయినా ప్రజలతో మమేకమై, ఎన్నికల్లో ప్రజలు తమకు వెల్లడించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలని కోరారు.బిజెపి శ్రీరామున్ని ముందు పెట్టుకొని,మత రాజకీయాలకు పాల్పడి, ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు చరణ్,రెబ్బెన మండల అధ్యక్షుడు రమేష్, మాజీ సర్పంచ్ శేషారావు రాథోడ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ శ్యామ్, సీనియర్ నాయకులు అబ్దుల్లా,మల్లేష్,అనిల్ గౌడ్,కళావతి,వసంతరావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు వరద గేట్లను పరిశీలించిన అధికారులు

**కడెం,జూన్ 6, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును సీఈ టీ శ్రీనివాస్ గురువారం రోజున ఎస్ఈ రవీందర్, ఈఈ విఠల్ తో కలిసి ప్రాజెక్టు మరమత్తుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వరద గేట్ల ట్రయల్ రన్ చేసి గేట్ల లిఫ్టింగ్ స్థితిగతులను పరిశీలించారు. జూన్ మాసంలో వర్షాలు పడనున్న నేపథ్యంలో ప్రాజెక్టు మరమత్తుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డి ఈ భోజదాస్,ఏ ఈ ఈ రవి నాయక్ ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట భాగంగా సోయంగూడలో ర్యాలీ



**జైనూర్, మే 06, సూర్య మేజర్ న్యూస్**

కుంరం భీమ్ జిల్లా, సిర్పూర్ యూ మండలం, ఏహె స్ బాలికల స్కూల్ కాంప్లెక్స్ మహాగమ్, టీడబ్లుపిస్ సోయం గూడ గ్రామములో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా.గ్రామములో విఓ సహాయ సంఘాల సభ్యులచే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి. బడిబాట అంశాలను చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఏపిసి.ఆత్రం రాధ, ప్రధానోపాధ్యాయులు కనక వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్ ఆత్రం తూర్పబాయి, గ్రామ యూత్ సభ్యులు సోయం చంద్రబాన్, తీర్మా త్రావ్, పూర్వ విద్యార్థులు, మరియు విద్యార్థుల పోషకాలు తదితరులు పాల్గొన్నారు.

## తలమడుగులో బడిబాట కార్యక్రమం



**తలమడుగు,మే 06, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని మండల ఎంపీడీవో శేఖర్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ ఎంపీపీఎస్ తలమడుగు పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయ వంతం చేయడంలో భాగంగా సమావేశం నిర్వహించి, బడిఈడు పిల్లలందరినీ స్థానిక ప్రభుత్వ బడిలో చేర్పించడం,ఆవాస ప్రాంతంలోని అందరూ విద్యార్థులు పాఠశాల లో చేర్చి కొనసాగేలా చేయడం,5 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను 6 వ తరగతిలో ఉన్నత పాఠశాలలో చేర్పించడం. ప్రభుత్వ పాఠశాలలలో కల్పించిన సౌకర్యాలను వివరించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో.విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా పేదవారి ఆర్థిక భారాన్ని తగ్గించడం సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అనంతరం తలమడుగు మండల కేంద్రంలో గ్రామ వీధుల గుండా ర్యాలీలో నినాదాలు చేస్తూ నిర్వహించడం జరిగింది. కూడలిలో మానవ హారం ఏర్పాటు చేసి బడిబాట ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ ర్యాలీలో ఎంపిడిఓ శేఖర్,తహసీల్దార్ రాజ్ మోహన్ ప్రధాన ఉపాధ్యాయులు, జి.వెంకట్ రావ్, ప్రైమరీ హెచ్ఎఫ్ రమణ , ఎంపీఓ వినోద్,ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ,పంచాయతీ కార్యదర్శి అశోక్,ఉపాధ్యాయులు, సీసీ లు, వివోఏ లు, అంగన్వాడి టీచర్లు ఎస్,హెచ్,జి సభ్యులు, వివో చైర్మెన్లు, గ్రామ ,మండల సమాఖ్య చైర్మెన్ ,సభ్యులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**జైనూర్ మే 05 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు



ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో గల జైనూర్ మండల్ కొమరం భీమ్ చౌరస్తా ఆటో స్టాండ్‌లో మహిళలకు గురువారం ఉదయం అసిఫాబాద్ డివిజన్ షీటీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస ఈవ్టీజింగ్,సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీటీంలు పనిచేస్తున్నాయని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. షీ టీం ఇన్చార్జి సునీత సభ్యులు, శ్రీలత స్వప్న పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు ఇంకా ఎన్నాళ్ళు?

### - ప్రతినిత్యం విద్యుత్ కోతలే - ఉచిత విద్యుత్ సరఫరా అంటే ఇదేనా? - ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా తిప్పలు మాత్రం తప్పడం లేదు

**బెజ్జూర్,జూన్ 06,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలో వేసవి కాలం వచ్చిన నుండి తరచూ కరెంటు కోతలు తప్పడం లేదని వినియోగదారులు ఆవేదన చేయుచున్నారు.ప్రతినిత్యం ఉదయం నుండి సాయంత్రం వరకు,రాత్రిళ్ళు కూడా కోతలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని,చిన్న పిల్లలు ఫ్యాన్లు తిరగక నిద్రపోవడం లేదని అంటున్నారు.విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేస్తే ప్రతినిత్యం సమస్యలే చెబుతున్నారని,ఇంకా ఎన్నడు సమస్యలు పరిష్కరిస్తారని దిగులు చెందుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించి కోతలు లేని కరెంటు సరఫరా చేయాలని వారు వేడుకుంటున్నారు.తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఉచిత విద్యుత్ను సరఫరా చేస్తున్నామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదని విద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు.గత ప్రభుత్వంలో కూడా ఇంత విద్యుత్ కోతలు ఉండేవి కావని,కొత్త ప్రభుత్వం ఉచిత విద్యుత్ను సరఫరా చేస్తున్నామని చెప్పి ఉన్న విద్యుత్తును కూడా కోతలు లేకుండా ఇవ్వడం లేదని దీనివల్ల తిప్పలు తప్పడం లేదని వారు ఆవేదన చేనుతున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్క రోజు కూడా కోతలు లేకుండా కరెంటు సరఫరా చేయడం లేదని,రాత్రిళ్ళు కూడా విద్యుత్ సరఫరా ఉండడం లేదని దీంతో పెద్దలు పిల్లలు అందరు కూడా నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందని దిగులు చెందుతున్నారు.అంతేకాకుండా మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చినవారు విద్యుత్ కోతల వల్ల సాయంత్రం వరకు వేచి ఉన్నా పనులు కావడం లదని అంటున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కూడా బెజ్జూర్ మండల వాసుల కరెంటు తిప్పలు మాత్రం పోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు ఉన్నచోట సమస్యలను పరిష్కరించి,కోతలు లేని విద్యుత్ను సరఫరా చేసి తమ బాధలు తీర్చాలని వారు వేడుకుంటున్నారు.

## పెద్దపల్లి ఎంపీగా గెలిచిన గడ్డం వంశీకృష్ణను సన్మానించిన నాతరి స్వామి



**బెల్లంపల్లి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి కుమారుడు గడ్డం వంశీ పెద్దపెల్లి ఎంపీగా గెలిచిన సందర్భంగా వంశీ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కౌన్సిలర్ గుజ్జ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, మత్తమారి సత్తిబాబు, జిల్లా ఎస్సీ సెల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల యాదగిరి, మాజీ కౌన్సిలర్ కన్నయ్య సింగ్, అమానుల్లా ఖాన్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అంజాద్ ఖాన్, గజ్జెల్లి కృష్ణమోహన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో బెల్లంపల్లి సిఒఈ విద్యార్థుల ప్రతిభ

### - అభినందించిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి

**బెల్లంపల్లి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఒఈ) విద్యార్థులు నీట్ అత్యుత్తమ



ౖ ఎ ి తి బ , ్ కనబరిచారు.కళాశాలనుండి ఈ పరీక్షకు హాజరైన 26మందిలో 11మంది క్వాలిఫై అయినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో జుమ్మిడి ప్రణయ్ 404 మార్కులు సాధించి 34146 ఆలిండియ కేటగిరి ర్యాంకుతో కళాశాల టాపర్ గా నిలిచాడు. అదేవిధంగా గోమాస ఆఖిల్ 375 మార్కులు(42529 ర్యాంకు),మౌల్కర్ శివకృష్ణ 333 మార్కులు (56456 ర్యాంకు),యెరెకర్ నికిత్ 293 మార్కులు (1345 పి.డబ్ల్యు.డి ర్యాంకు) సాదించారు.గత సంవత్సరం నీట్ కౌన్సిలింగ్ సీట్ల కెటాయింపును బట్టి వీరిలో ఇద్దరికి యంబిబియస్ మరో ఇద్దరు ఆయుర్వేదిక్,హోమియో మెడికల్ సీట్లు వచ్చే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలతో ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న బెల్లంపల్లి సిఒఈ అధ్యాపకులను మరియు ప్రిన్సిపాల్ సైదులును ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి అభినందించారు.






## పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

### - ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ జ్ఞానేశ్వర్




**జైనూర్ మే 05 సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జోడేఘాట్ ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.జైనూర్ మండల కేంద్రంలోని అటవీ కార్యాలయం నుంచి సిర్పూర్-యు మండలం వరకు ర్యాలీగా వెళ్లి మొక్కలు నాటి పర్యావరణం యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలు ఎక్కువగా స్థాపించడం వలన పర్యావరణం లోపించి అనేక రకాలైనటువంటి వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఓజోన్ పొర పరిరక్షణ కోసం మనం పచ్చని చెట్లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ లు సాకారం, భాగవాంత్ రావ్, ఎఫ్బిఓ లు దేవిదాస్, బల్ చందర్, వనిత, హరిత, సరిత, శివాని, శ్రీకాంత్, శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నెన్నెల మండలం

## నేతకాని గూడెంలో వృద్ధురాలి పై దాడి



**బెల్లంపల్లి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంలోని నేతకాని గూడెంలో ఓ వృద్ధురాలి పై కొందరు వ్యక్తులు ఉదయం దాడీకి పాల్పడ్డారు. నేతకాని గూడెంకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు తాళ్ళపల్లి మల్లు బాయి ఇంట్లో ఉండగా ఇదే గ్రామానికి చెందిన తాళ్ళపల్లి మల్లేష్ ,అతని భార్య తాల్లపల్లి శాంతలు వచ్చి ఈ భూమి, ఇల్లు ఇచ్చి ఇంట్లో నుంచి వెళ్లి పోవాలని మల్లు బాయి పై గొడ్డలి కామతో దాది చేసారు. ఈ సంఘటనతో వృద్ధురాలు మల్లుబాయికి బుజంపై దెబ్బ తగలడంతో మల్లు బాయి స్పృహ కోల్పోయి కింద పడి పోయింది. స్థలం విడిచి పెట్టి వెళ్ళాలి లేదా ఇల్లు కూల్చేసి,చంపేస్తాం మని బెదిరించడంతో గమనించిన మల్లు బాయి కుటుంబీకులు 100 నెంబర్‌కు దడయల్ చేసి పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాధితురాలిని పోలీసులు బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు మళ్లుబాయి చికిత్స పొందుతున్నారు. తాళ్ళపల్లి శంకర్ అండదండలతో, తాళ్ళపల్లి మల్లేష్,తాళ్ళపల్లి శాంత లు తనపై దాడి చేసినట్లు బాధితురాలు పేర్కొన్నారు. వీరి ఎడల తనకు ప్రాణ హాని ఉందని వీరిపై పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## మంచిర్యాల పట్టణంలో బడిబాట

**మంచిర్యాల టౌన్, జూన్ 6,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చుకొనుట ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ పాఠశాల బడి బాట నిర్వహించే విధముగా జూన్ 6వ తేదీ నుండి జూన్ 19వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశించిరు.అందులో భాగంగా మొదటి రోజు విద్యార్థుల తల్లితండ్రులను సమావేశం ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల సభ్యులు,వారి పిల్లలు. విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మునిసిపల్ కమిషనర్ ఆలే మారుతి ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు.మెప్మా సిబ్బంది,టిఎంసి. డి చంద్రయ్య, సి.ఓలు సుజాత,అరుణ,సరోజ,వివిధ వార్డులలో ఆర్పీలు పాలుగోన్నారు.



గ్రూప్-1 పరీక్షను కట్టుదిట్టమైన

# భద్రత నడుమ నిర్వహించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లుఅడిషనల్ కలెక్టర్లు,ఎస్పీలతో నిర్వహించిన



వీడియో కాన్ఫిరెన్స్లో సూచించారు.ఇప్పటికే అన్ని పరీక్షా కేంద్రాల సూపరిండెంట్లు,ఇన్విజిలేటర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు.పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూంలో భద్రపరుస్తూ పూర్తి బందోబస్తు కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని 06 పరీక్షా కేంద్రాలు, 1271 మంది అభ్యర్థులు, కాగజ్ నగర్ పట్టణంలోని 07 పరీక్షా కేంద్రాలలో 1512 మంది హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించనున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రానికి మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫిరెన్స్ గ్రూప్ 1 జిల్లా సమన్వయ కర్త నరసింహం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల తనిఖీ

**బెజ్జూర్,జూన్ 6,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని పలు విత్తన దుకాణాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఆర్.శ్రీనివాసరావు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన డీలర్లు తప్పనిసరిగా విత్తన చట్టం 1966ను పాటించాలని నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. చేశారు.విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు.జిల్లాలో పత్తి రైతులకు సరిపడా పత్తి ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీధర్,రైతులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జూన్ సూర్య మేజర్ న్యూస్**



నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎం/ఎస్ రాయల్ ఆగ్రోస్ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ ఆకస్మిక



తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల గోదాం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. విత్తనాలను, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలరు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు.విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన తగిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని,ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా,విక్రయాలు అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, మండల వ్యవయాధికారి ఖాదర్ హుస్సేన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్

# అప్పగించిన పోలీసులు

**కాసిపేట, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను బాధుతుడుకి కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ గురువారం అప్పగించారు. CEIR Portal www.ceir.gov.in ను ఉపయోగించి పోయినటువంటి మొబైల్ ను గుర్తించి బాధితుడైన సోమాగూడెం భారత్ కాలనికి చెందిన అంతగిరి నరసింగరావుకు అప్పచెప్పారు.ఈ సందర్భంగా కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు CEIR Portal ద్వారా అట్టి నెంబర్ను www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్లను పట్టుకోవడం జరుగుతుందని, పూర్తి వివరాలు నమోదు చేసనపుడు మాత్రమే దీని ద్వారా సెన్ ఫోన్ను కనుగొనే అవకాశం ఉంటుందని అన్నారు.కావున ప్రజలు ఈ CEIR అప్లికేషన్ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని

# కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బెల్లంపల్లి ఎమ్మెల్యే



గడ్డం వినోద్ వెంకటస్వామి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు అండగా నిలిచి ఆయనను ఎంపీగా గెలిపించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సోషల్ మీడియా వారియర్స్కు ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం నుంచి గడ్డం ఎంపీ వంశీకృష్ణకు అత్యధిక మెజార్టీ తీసుకువచ్చిన తీరును ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించారు. బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి వంశీకృష్ణకు పార్టీ కార్యకర్తలు,నాయకులు ,తాను, సోషల్ మీడియా వారియర్స్, ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషిచేసి గడ్డం వంశీకృష్ణ ఎంపీ గా గెలిపించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు,గత నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు, కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను మట్టి కరిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన సాగుతుందని ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ మినహా ఏ ఇతర పార్టీలకు తెలంగాణలో చోటు ఉండదని ఎమ్మెల్యే తెలిపారు.

## సమాచారం ఇవ్వని ఏ.ఎల్.ఓ పై సమాచార హక్కుచట్టం కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు



**బెల్లంపల్లి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణానికి చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య పై పట్టణంలోని హనుమాన్ బస్తికి చెందిన పసు లేటి వెంకటేష్ గురువారం హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బెల్లంపల్లి పట్టణ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్యను లేబర్ కార్డ్స్ ఇష్యూ,డెలివరీ స్కీమ్స్, మ్యారేజ్ స్కీమ్స్ అమలుపై పూర్తి సమాచారం ఇవ్వాలని సమాచార హక్కుచట్టం ద్వారా లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకున్నా ఐదు నెలలుగా ఆమె మాత్రం పట్టించుకోవడం లేదని వెంకటేష్ ఆరోపించారు.ఈ మేరకు సమాచార హక్కు చట్టం కమిషనర్ కార్యాలయ క్లర్క్ ఆర్ హేమంత్ కు సుకన్య పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మొదట ఈ ఏడాది ఫిబ్రవరి 22 న,రెండోవ సారి మార్చి 30 న,మూడోవ సారి మే నెల మూడవ తేదీన మూడుసార్లు ఫిర్యాదుచేసినాఆమెనిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారన్నారు.అంతేకాకుండా బాధ్యత గల అధికారి అయిఉండి సమాచార హక్కుచట్టాన్ని ఉల్లంఘించిందనిఆయన పేర్కొన్నారు.ఏఎల్వో పై చర్యలు తీసుకొని తమకు అడిగిన సమాచారం ఇప్పించాలని ఆయన కోరారు.

# మీ పిల్లలను సర్కారు బడిలోనే చేర్పించండి

## మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు





**మందమర్రి టౌన్.జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ, మెరుగైన విద్యను అందిస్తుందని, మీ పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని పట్టణ పురపాలక సంఘం కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కోరారు. మందమర్రి పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బడిబాట కార్యక్రమంపై మెప్మా ఆర్పి లకు నిర్వహించిన బడిబాట అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, రోజువారిగా చేయవలసిన ప్రణాళికను వారికి వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కలిగే నాణ్యమైన విద్యతో పాటు, ప్రయోజనాలను విద్యార్థుల తల్లిదండ్రుల వివరించి, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని మెప్మా ఆర్పి లకు సూచించారు. అనంతరం విద్యానగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం నీలోఫర్ కు విద్యార్థుల ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ రీసెర్చ్ పర్సన్ సదయ్య, మెప్మా ఇంచార్జ్ టిఎంసి రఘురాం, సిబ్బంది, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

### దానాలలో కెల్లా గొప్ప దానం

# రక్త దానం, అవయవ దానం

**మందమర్రి టౌన్, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్.**



అన్ని దానల్లో కెల్లా దానం రక్త దానం, అవయవ దానమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం, అవయవ దానం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డి తెలిపారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ మిత్రుడు మందమర్రి పట్టణానికి చెందిన దామెర అభిలాష్ తన 27వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి, అనంతరం అవయవ దాన అనుమతి పత్రాన్ని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా అభిలాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, అభిలాష్ తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానంతో పాటు అవయవదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని, రంజిత్ కుమార్, అభిలాష్ లను అభినందించారు. అవతలి వారు ప్రాణాపాయ స్థితిలో ఉంటే మీ ప్రాణంలో కొంత ధరబోసి వారిని బ్రతికిస్తే మీరు అపర దేవతలు అవుతారని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రక్తదానం, అవయవదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణ అధికారి కందుల మాధవి, పిఆర్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్శుద్ధ పనులను సమర్థవంతంగానిర్వహించాలి...ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్



**మందమర్రి టౌన్, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో పారిశుధ్య పనులను రోజువారీగా చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ పంచాయితీల కార్యదర్శులకు, సంబంధిత అధికారులకు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మందమర్రి మండలంలోని అందుగుల పేట, బొక్కల గుట్ట గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించి రోజువారీగా చేసిన పనుల వివరాలను రిజిష్టర్ లో నమోదు చేయాలని వారికి సూచించారు. గ్రామంలో మురుగునీరు, చెత్త చెదారం ఎక్కడ లేకుండా శుభ్రంగా ఉంచాలని, సిసీ రోడ్డుపై పశువులు, ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు నిలిపిన వారిపై జరిమాన విధించాలని, జరిమాన కట్టకుండా ధిక్కరించిన వారి పేర్లను పోలీస్ స్టేషన్ లో తెలుపాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం అందుగులపేట గ్రామపంచాయతీలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విఓ లీడర్లు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో సర్కారు బడిలోనే పిల్లలను చేర్పించే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల విద్యా వనరులు కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను మండలంలోని ప్రభుత్వ పాఠశాలల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ నెల 8న లోక్ అదాలత్

**నిర్మల్ జూన్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్, ఖానాపూర్, భైంసా కోర్టుల్లో ఈ నెల 8న శనివారం నేషనల్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ కర్ణ కుమార్ తెలిపారు.లోక్ అదాలత్లో సివిల్, క్రిమినల్, తదితర కేసులు పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.

### బెల్లంపల్లి క్రికెట్ టోర్నమెంట్‌లో

## విజేతగా మంచిర్యాల జట్టు

**బెల్లంపల్లి టౌన్, జూన్ 6 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నెం. 2 క్రీడా మైదానంలో గురువారం జరిగిన క్రికెట్ ఫైనల్ పోటీలో మంచిర్యాల జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ లో మంచిర్యాల, కరీంనగర్ జిల్లా జట్లు పోటీపడ్డాయి. మే 28వ తేదీనుండి మురళి మెమోరియల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో కరీంనగర్, కొమురం భీమ్,



మంచిర్యాల జిల్లాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎం. అక్షయ్ మ్యాన్ అఫ్ ది సిరీస్ గా ఎంపికైనారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎం ఎం సి సి కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్ జాడి శేఖర్, ముఖ్య అతిధిగా మిడిపల్లి రవీంద్ర, సీనియర్ కోచ్ అల్లం గౌతమ్ పాల్గొనగా ఎంపైర్లు గా గజ్జెల దుర్గయ్య, తాండూర్ శ్రీనివాస్ వ్యవహారించారు.

## కాల్వ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**నిర్మల్ ప్రతినిధి జూన్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం కాల్వ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు గురువారం చేపట్టారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించంగా రూ. 4, 30, 200 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఇన్చార్జి ఈవో రంగు రవికిషన్ గౌడ్ తెలిపారు. ఇందులో ఆలయ చైర్మన్ మహేష్,ధర్మకర్తలు ప్రీతం రెడ్డి, పూదరి శివ, సీనియర్ అసిస్టెంట్ మాధవరావు, భక్తులు పాల్గొన్నారు.



## రోగులకు పండ్ల పంపిణీ



**పెంబి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ జన్మదినం సందర్భంగా పెంబి మండల బి ఆర్ ఎస్ నాయకులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పాకెట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి, నాయకులు విలాస్, ఇస్మాయిల్, రియాజ్,నర్సారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**పెంబి, జూన్ 6,సూర్య మేజర్ న్యూస్:**

5 సంవత్సరాలు పైబడిన పిల్లలను, చదువు మానేసిన పిల్లను బడిలో చేర్పించాలని పెంబి మండల అధికారులు అన్నారు. గురువారం మండలంలోని పెంబి, మందపెల్లి, పసుపుల గ్రామాలలో ఫ్రో, జయశంకర్ బడిబాట కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీవో రత్నాకర్ రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సి.ఎం.ఆర్. లక్ష్యాలను
# త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల,06జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని రైస్ మిల్లుల సామర్థ్యం మేరకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యసాధన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉ మారాణి, జిల్లా మేనేజర్ గోపాల్ తో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో సి.ఎం.ఆర్. ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లుల సామర్థ్యం మేరకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఆయా రైస్ మిల్లులలో హమాలి కొరత, యంత్రాల మరమ్మత్తు ఇతరత్రా కారణాలతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, సకాలంలో సి.ఎం.ఆర్. ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మంచిర్యాల జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేసి జిల్లాను ముందంజలో ఉంచాలని, ప్రతి రోజు పనిలో పురోగతి కనిపించాలని, రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణాపూర్ ఓబీ కన్వేయన్స్ డ్రైవర్లు సిఐటియులో చేరిక

**- కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి.**

**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు: దూలం శ్రీనివాస్**




**రామకృష్ణాపూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ ఓసిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్సీ కేవస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఓబీ కార్మికులందరూ సిఐటియు యూనియన్ లో చేరడం జరిగింది. కన్వియన్స్ డ్రైవర్లకు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్లు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. వాటిని పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించడం లేదు. ముఖ్యంగా సీఎం పిఎఫ్ అమలు విషయంలో సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తూ, అధికారులకు, సీఎం పిఎఫ్ కమిషనర్ కు అనేక దఫాలుగా మెమోరండాలు కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఓనర్లు కార్మికులకు సీఎం పిఎఫ్ అమలు చేయవద్దని హైకోర్టు, సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించడం జరిగింది. కోర్టులు సైతం కార్మికుల పక్షాన తీర్పునివ్వడం శుభ పరిణామం. కాబట్టి సింగరేణి యాజమాన్యం వెంటనే కన్వియన్స్ డ్రైవర్లందరికీ సీఎం పిఎఫ్ అమలయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, అలాగే సంవత్సర కాలం నుండి ఓనర్ల బిల్లు నుండి సీఎం పీఎఫ్ కోసం 15% కట్ చేసిన డబ్బులను కార్మికులకు సీఎం పిఎఫ్ నెంబర్ ఇచ్చి, సంవత్సర కాలం నుండి కట్ చేసిన డబ్బులను కార్మికుల అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ప్రతినెలా ఏడవ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా, డ్రైవర్ల అందరికీ ఆసుపత్రి బుక్స్ అమలు చేసే విధంగా యజమాన్యం స్పందించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరడం జరిగింది. అలాగే ఓనర్స్ తమ డిమాండ్లను పరిష్కరించాలని 5వ తారీఖు నుండి చేస్తున్న సమ్మెపై యాజమాన్యం స్పందించి వెంటనే పరిష్కార దిశగా కదలాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వేయన్స్ డ్రైవర్ మందమర్రి డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే.తిరుపతి, యు.రవి, ఎండి చాంద్ పాషా ,కుమార స్వామి, యం. రమేష్, బి. వెంకటేష్, యండి. రాజ్ మహ్మద్, యండి. సాజిత్, కె. తిరుపతి, ఎ.రాజు, యం.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కనర్గాంలో బడిబాట ర్యాలీ



**వాంకిడి, జూన్ 6.సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని కనర్గాం. ఖమాన గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే ఉచిత సౌకర్యాలు, పాఠశాలల ఆధునీకరణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపిఎం మహేష్, సిబ్బంది సురేందర్, ఆనంద్రావు, మోహన్, ఎస్హెచ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఖానాపూర్లో ఘనంగా భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ రూరల్ ,జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఖానాపూర్ మండల మరియు పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తెలంగాణ తల్లి చౌక్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందు ఉండి ప్రజలకు అన్ని విధాల సేవలు అందిస్తున్న జాన్సన్ నాయక్ నిండు నూరేళ్ళ ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల మరియు పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం

**రామకృష్ణాపూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాల నందు గురువారం మున్సిపల్ కమీషనర్ ఎన్.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం వలన కలిగేటటువంటి లాభాలు, వసతులపై అవగాహన కల్పిస్తూ రానున్న విద్యా సంవత్సరములో ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం చేసేట్టుగా విద్యార్థుల తల్లి తండ్రులను ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి బడిబాట కార్యక్రమము జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎంఈఓ జాడి. పోచయ్య, క్యాతనపల్లి మున్సిపాలిటీ



పరిధిలోని పలువురు ప్రధానోపాధ్యాయులు/ప్రధానోపాధ్యాయురాలు, ఏ.శ్రీధర్, టీఎంసీ, (మెప్మా), పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, ఆర్పీలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

